## పల్లెటూళ్లు

### రేణాల

ఉన్నత గ్రంథాలయానికి పెద్దలంతా తోడ్పడాలని కార్యదర్శి విజ్ఞాపన చెయ్యుచేయుచున్నారు. —పొరుడు.

### కళ్యాణకావూరు

గాంధీగారి కళ్యాణకావూరులో 11 తేది బాలకాంగ్రెస్ స్థాపనజరిగింది. తుమ్మలగాంధీ ప్రసాదరావు అధ్యక్షుడు. తుమ్మల లక్ష్మణమూర్తి. పులిపాటి శ్రీమ శంకరరావులు కార్యదర్శులు.

### చినవోగిరాల

కామరేడులారా! దేవాలయం మీద స్థాపించిన, తోపి చిత్రాలెందుకండీ? వారే వెళ్లా గుళ్లో అర్చకుల బద్దుకొని పంచమూంగదేశమంటారే యిదేమి పోయి కాలమండీ? అర్చకుని బొమ్మ వేసి దాని క్రింద "అచారి పంచమాంగ్రదీశం" అని వ్రాశారే! మీమాట చెవుడు చెప్పేవారల్లా అహోఅహోయంటున్నారేనా మీరావం?

—సేవుడు.

### విప్పలూరు

దేశసేవకులవారు తయారుచేసిన కర్మాగారములో ప్రొపెస్సర్ అధ్యక్షులుగా మిగులుతున్నదానిలో వ్రాయు పేటు వృత్తి లకు విక్రయించేట్లున్నా, ఆపైనే వ్రాయు పేటువ్యాపారు లకు విక్రయించేట్లున్నా తంబిరెడ్డి పీరారెడ్డి అధ్యక్షతనకు వి శీర్మానించుకున్నారు.

### లేగుంటపాడు

శెట్టిసోదరుల పరస్పర దిన్నయి పార్టీలు 11 నుంచి 13 వరకు ఆనందపోలికల్లో హాజరైన పలావులతో సురక్షితముగ గడిచినాయి. —దావాలా.

### వెంకటగిరి

కంట్రాక్టరుల బావులమాట మర్చిపోయినా రేమో! పీటకోరకు తాలూకా ప్రజలు కంట్రాక్టరుల కటాక్షవీక్షణాలకై ఎదురుచూస్తున్నారు. ఇదిచూచైనా కంట్రాక్టరుల కదలుతారా? —అర్థిసేవాపి.

### వెంబులూరు

శంకరభక్తులు గురకల పోలయ్యగారు శనివారం (14 తే) సా॥ 5 గం.కు శివసాన్నిధ్యం పొందారు. 3 పేం ప్రజల రజనలు. మేళ తాళాలతో, కర్పూర పీరాజనములు, 300 టెంకాయలు. దివిటీలతో పుష్ప వంగాపెళ్ళి. వెలంపల్లి ఈశ్వరాలయం పక్కనుంగా సమాధి చేశారు. (జ. వి.)

### వింజమూరు

ఎప్పుడు పెళ్ళినా పోస్టాపీసులో కవర్లు, కార్డులు లేవంటారు ఎట్లాగండీ?

### చందవరం (దర్శి)

కలరా ఎనుగురకు తగిలింది. ఒకరు మరణించారుగూడా. హెల్తువారు హుషారుగా వుండాలెనుమా?

### దాచుపర్రు

ఏలూరుతాలూకా దాచుపర్రు గ్రామంలో 16 తేది జరిగిన యువజనకాంగ్రెస్ సభలో కె. వెంకటేశ్వరరావు గారు నిర్మాణ కార్యక్రమావశ్యకతను గూర్చి ప్రసంగించారు.

నెల్లూరుజిల్లా మోటార్‌సర్వీసు

### రిలీఫ్

రేటర్ ఇన్స్పెక్టర్‌గారి విచారణ పూర్తయింది. రిలీఫ్ ఇవ్వని సర్వీసుల యజమానులు ఏమనిచెప్పినారో తెలియదు. వారి మాటలతో నిమిత్తంలేదు. ట్రిపుషీట్లు పోలీసుఆఫీసులో రికార్డు పరిశీలన గావలెనని మా విజ్ఞప్తి. ఆ రికార్డులే సత్యమన్యాతవి.

ఇంతకన్నైనా, పనివారలకు ప్రాణహాని కల్పించి, రిలీఫ్ పద్ధతిని ప్రారంభించడం మంచిదని ఇంతవరకు ఇవ్వని ఓనర్లకు మా సలహా.

మహమ్మద్ అబ్దుల్‌సలాం,

కార్యదర్శి. నె. జి. మోటార్‌లేబర్ యూనియన్


# తరలో విడుదల




A FAMOUS CINE & STAR CUMBINES JT. PRODNS., 19.A WOODS ROAD, MADRAS.


## బాపట్ల వ్యవసాయ కళాశాల

—:0:—

బాపట్ల వ్యవసాయకళాశాల ప్రారంభోత్సవం యీనెల 10 తేది శ్రీ కొంతి రామమూర్తి పంతులు గారిచే జరుపబడింది. ఈ కళాశాలలో 86 గురు విద్యార్థులున్నారు. కళాశాలకుగాను స్థానిక బోర్డు హైస్కూలు, అద్దెకు భవనాలు తీసుకొని, అక్కడ కళాశాల నడుపుతున్నారు.

కళాశాలకు అనుబంధంగా మాచవరంలో 100 యకరాలు ఫారము తీసుకున్నారు. బాపట్లనుంచి విద్యార్థులను మాచవరం తరచు తీసుకిపోవలసి యుంటుంది, గాన అందుకవసరమైన యేర్పాట్లన్నియూ చేశారు. శ్రీ కొంతివారు "మనం ఆహారవిషయంలో రాష్ట్రానికి స్వయం సమృద్ధిస్థితి చేకూర్చుటకై యీద ప్పక్తిని వినియోగించి పాటుపడాలి. భారతదేశ వ్యవసాయాన్ని తిరిగి అభ్యున్నతి పరచాలంటే, నూతన పద్ధతులలో మేలురకం పంటలు ఉత్పత్తి చేయాలి. అందులకు ఈ వ్యవసాయ కళాశాల పునాదియగు గాక" అన్నారు.

మద్రాసుగవర్నరు, పీఠాపురం మహారాజా, సర్ టి. రాఘవాచారి, సర్ ఎ. పి. పాత్రో, సర్ సి. ఆర్. రెడ్డి, మాసంటి ధాపిపీయు, డ్రా. వెస్ట్‌లేక్ ప్రభృతులు పంపిన సందేశాలను వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టర్ బి. వి. నాథ్‌గారు చదివారు.

(మా. వి.)

## ఆస్తి కొనగూడదు

*

నెల్లూరు సంతపేట సుదర్శనంపిది కాపురస్తుడు కరణిన సుబ్బయ్యకొమారుడు శేషయ్యతన స్వార్జితమైన నెల్లూరుపట్టణం 7.వ వార్డు మునిసిపల్ డోర్ నెం 8 బరుగల పూరియిల్లు యీ యింటికి తూర్పుపార్శ్వములో కోయిదేవును దేవి యిల్లు యీ రెండుయిండ్లున్న పడమరపార్శ్వములో వుంటున్న ఆయిదు పూరి యిండ్లు, యీ యిండ్లకు నిరుపించిన 30 అంకణముల కోడ్సిలం ఆస్తిని నాకు 1600—0—0 లకు విక్రయించునట్లు యేర్పాట్లుచేసుకొని 2—7—45 తేదినాడు నాపేరటికి అగ్రిమెంటు వ్రాయించి అప్పటినుంచి యిప్పటివరకు దఫాలువారిగా క్రయధనంలోకి చెల్లి 1253—0—0 తీసుకొనివున్నారు. కొరవమొత్తం తీసుకొని విక్రయపత్రం వ్రాయించి రిజిస్టరుచేసి యివ్వకుండా కాలహరణ చేస్తూయున్నారు. అగ్రిమెంటు ద్వారా నాకు హక్కు కలిగినది. గనుక యీ ఆస్తిని మరియెవ్వరున్నూ కొనుగోలు చేయగూడదు. అట్లా కొనుగోలుచేసినా వారికి యేలాంటి హక్కులున్నూ సంక్రమించవు.

ఎ. పరాశయ్య,

17—7—45


## మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, వ్రాణాలు ఎంతకాలాన్నుండివున్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్: ధనంజయనాయుడు,

కొండపాలెంవీధి - నెల్లూరు.



## యోగరత్నాకరము

●

ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0

( ఖర్చులు ప్రత్యేకము )

గ్రంథములు దొరుకుచోటు:

పండిత మేడూరు శ్రీనివాసాచార్యులుగారు

ఆరోగ్యభవనం, దండువారివీధి, నెల్లూరు.

బెజవాడలో డాక్టర్ కంఠంమెట్టు విశ్వనాథ రావు, గవర్నరుపేటలో దొరుకును.


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)